జిల్లెళ్ళమూడి అమ్మ

బొమ్మల కథ



దర్శనమ్ ఆధ్యాత్మిక వార్తా మాసపత్రిక ప్రచురణ



నీకున్నది తృప్తిగా తిని

ఇతరులకు ఆదరంగా పెట్టుకో !


-అమ్మ

జిల్లెళ్ళమూడి అమ్మ

బొమ్మల కథ



దర్శనమ్ ఆధ్యాత్మిక వార్తా మాసపత్రిక ప్రచురణ



'జిల్లెళ్ళమూడి అమ్మ బొమ్మల కథ'

దర్శనమ్ ఆధ్యాత్మిక వార్తా మాసపత్రిక విశిష్ట ప్రచురణ

ప్రతులు : 10,000

సర్వహక్కులు : ప్రచురణకర్తవి

ప్రచురణ : 2014

వెల : రూ. 100/-

బొమ్మలు,కథనం : సునీతావాసు

లేఅవుట్ డిజైన్ : తిరునగరి నరేంద్ర

ముద్రణ : సాయి తిరుమల ప్రింటింగ్ ప్రెస్
చిక్కడపల్లి, హైదరాబాద్.

ప్రతులకు : మరుమాముల వెంకటరమణ శర్మ
సంపాదకులు
దర్శనమ్ ఆధ్యాత్మిక వార్తామాసపత్రిక
శ్రీరామసిద్ధాంతి భవనం, 29-105/4/1, న్యూ విద్యానగర్,
నేరేడ్‌మెట్, సికిందరాబాద్ - 500056.
040-27220401, 94410 15469

నివేదన

పరమాత్మగా ఉన్న నేను - **అ**

జీవాత్మగా దర్శనమిచ్చే నేను - **మ**

దృశ్యమాన జగత్తుగా కనిపించే నేను - **మ**

వెరసి 'అమ్మ' నేను నేనైన నేను - అందరికీ అమ్మగా దర్శనమిచ్చి నిరంతరాయంగా ఆదుకుంటున్న అమ్మ జిల్లెళ్ళమూడి అమ్మ. మాతృశ్రీ అనసూయాదేవి.

ఒక సామాన్య గృహిణిగా అవతరించిన అలౌకిక పరతత్వం 'అమ్మ'. అందరి అన్నార్తిని తీర్చిన అపర అన్నపూర్ణా భవాని, విశ్వకుటుంబిని 'అమ్మ'. 'నా జీవితమే నా సందేశం' అని చాటిన ఆదర్శమూర్తి 'అమ్మ'. సకల జీవరాశులపై ప్రేమామృతాన్ని వర్షించిన మానవతాభ్రం 'అమ్మ'.

ఆయమ్మ ప్రేమలో మునకలేసిన వారందరికీ అనుభవైకవేద్యమైన విషయాలేమిటంటే, అమ్మకు స్వపరభేదం లేదు. ఆమెకందరూ బిడ్డలే. వారి బాగోగులే అన్నపానాలు. అందరి ఆర్తినీ తీర్చేదీ అమ్మ. ఆమె స్థాపించిన అందరిల్లు వసుధైక కుటుంబానికి ప్రతీక. అందరికీ దారిచూపేదీ అమ్మ. అమ్మదృష్టిలో సృష్టే దైవం. అమ్మ మాటే మంత్రం. అనసూయ అమ్మ నైజగుణం. ఒక్కమాటలో చెప్పాలంటే అమ్మది పూర్ణాద్వైత స్వరూపం. జిల్లెళ్ళమూడి అమ్మను గురించి ఎంతైనా చెప్పవచ్చు. అమ్మ కరుణ తరగని మంచినీటి చెలమ. తోడుకున్నంత వారికి తోడుకున్నంత...

బొమ్మల్లో అమ్మ దర్శనమ్ చేయిస్తే ఎలా ఉంటుంది అన్న ఆలోచనకు మంచి స్పందన వచ్చింది. 'దర్శనమ్' ఆధ్యాత్మిక వార్తా మాసపత్రికలో నెలనెలా అమ్మ దర్శనమిలా ఆగామి తరాలకోసం, పిల్లలకోసం అసిధారావ్రతంగా కొనసాగింది. పాఠకుల కోరిక మేరకు అమ్మ దర్శనాన్ని ఒక పుస్తకంగా మలచి అందించాలన్న ప్రయత్నమిలా రూపుదాల్చింది.

ఈ కృతికి చూడచక్కని చిత్రాకృతులనందించిన విఖ్యాత చిత్రకారులు శ్రీ సునీతావాసుగారికి, అమ్మ దయనిలా అందించడానికి ప్రోత్సహించి, చేయూతనందించిన శ్రీ విశ్వజననీ పరిషత్ వారికి, సహకరించిన శ్రీ ఎస్. మోహనకృష్ణ, ఆధ్యాత్మిక శాస్త్రవేత్త శ్రీ వి. ఎస్. ఆర్. మూర్తి గార్లకు, నాకు జన్మనిచ్చి మంచి నడవడిక నేర్పిన నా తల్లిదండ్రులు శ్రీమరుమాముల రాజమౌళి శర్మ, శ్రీమతి అన్నపూర్ణ గారలకు, అన్నివిధాలా నాకు చేదోడుగా ఉండి ముందుకు నడిపిన మా అన్నయ్య శ్రీ ఎం. దత్తాత్రేయశర్మగారికి, మిత్రులు శ్రీ ఆరవేటి వెంకటసుబ్బయ్య, శ్రీ తిరునగరి నరేంద్ర గార్లకు, నా భార్య శ్రీమతి రుక్మిణికి, ఇంకా ప్రత్యక్షంగా, పరోక్షంగా తోడ్పాటు నందించిన ప్రతి ఒక్కరికీ, సకాలంలో ముద్రణకు సహకరించిన శ్రీసాయి తిరుమల ప్రింటింగ్ ప్రెస్‌వారికి అక్షరాంజలులు.



మరుమాముల వెంకటరమణశర్మ

దర్శనమ్ సంపాదకులు

మాతృదేవోభవ

అమ్మ మనందరికీ కనిపించే, కనిపెంచే దైవం!

దైవం అమ్మగా వస్తే! ఆ కథే మీరు బొమ్మలు చూస్తూ, చదువుకోబోతున్న అమ్మ బొమ్మలకథ!

పువ్వుపుట్టగానే పరిమళిస్తుంది కదా! మహాత్ములు బాల్యంలోనే తమ ప్రతిభను, ప్రేమను, కరుణను, దయను, శక్తిని అనేక సందర్భాలలో ప్రదర్శిస్తారు. ఆశ్చర్యంగా అనిపించినా అవన్నీ నిజాలు. మనం ఇతరులపట్ల ఎంత మర్యాదగా, దయగా, ప్రేమగా వుండాలో నేర్పేవిధంగా వుంటాయో, వారి మాటలు, చేతలు!

ఆంధ్రప్రదేశ్‌లో, గుంటూరు జిల్లా బాపట్ల తాలూకాలో వున్న చిన్న గ్రామం, జిల్లెళ్ళమూడి. ఆ గ్రామ కరణం శ్రీబ్రహ్మాండం నాగేశ్వరరావుగారు. ఆయన భార్య పేరు అనసూయ. ఆమె బాల్యమే మనం చదువుతున్న బొమ్మల కథ నిండా వున్నది. ప్రతి సందర్భం, సంఘటన, సన్నివేశం మనకు అనసూయ బాల్యాన్ని కళ్లకు కట్టినట్లు చూపిస్తుంది.

ఆ అనసూయమ్మే పెరుగుతూ, పెద్దదౌతూ, తన దివ్యత్వాన్ని ప్రదర్శిస్తూ, అందరినీ ఆదరిస్తూ, లోకంచేత జిల్లెళ్లమూడి అమ్మగా పూజలందుకున్నది. తన చిన్ననాడే మనుషులపట్ల, జంతువులపట్ల, పక్షులపట్ల, దయను చూపించింది. ప్రేమను పంచింది.

కులమతాలకు అతీతంగా అందరినీ ఆదరణతో చూసింది. అన్ని విషయాలను ప్రశ్నించింది. సమాధానాలను సరిదిద్ది సత్యాన్ని చాటిచెప్పింది. మానవత్వం గురించి మాట్లాడుతూనే, మనిషి మనిషిగా బ్రతకాలని బోధించింది.

ఆడపిల్ల అణకువగా వుంటూనే ఆత్మశక్తిని కలిగి వుండాలని చెప్పింది.


జిల్లెళ్లమూడి అమ్మ బాల్యం ఈనాటి బాలబాలికలకు మంచి మార్గాన్ని చూపిస్తుంది. మంచితనాన్ని, త్యాగాన్ని నేర్పుతుంది. అందరితో కలిసి జీవించటం ఎట్లాగో చూపించి, సంస్కృతిని, సంస్కారాన్ని ఆచరించటం ఎట్లాగో తెలియజేస్తుంది.


మార్చి, 28 1923న జన్మించిన అమ్మ, జూన్ 12, 1985న దేహం వదలిపెట్టి, జిల్లెళ్లమూడి అమ్మగా చరిత్రలో నిలిచింది!


అమ్మకు జేజేలు!





వి.యస్.ఆర్. మూర్తి
ఆధ్యాత్మిక శాస్త్రవేత్త


భిన్నత్వం లేని మనస్తత్వమే దైవత్వం. తన పిల్లల వరకే ఉండే మమకారం మానవత్వం. సర్వత్రా ఉండే మమకారం మాధవత్వాన్ని గుర్తింపజేస్తుంది. ఆ ఒడిలో అందరూ సమానమే అక్కడ వయోభేదం గాని, జాతి, కుల, మత, భేదం గానీ లేవు ఆమె "అమ్మ" అని పిలువబడుతూ లోకంలో ఎందరి చేతనో ఆరాధింపబడుతున్నది.
1923 మార్చి 28 నాడు ఒక సామాన్య కుటుంబంలో సీతాపతి, రంగమ్మ దంపతులకు అమ్మ జన్మించింది.
అమ్మకు అనసూయ అని నామకరణం చేసారు.
ఓహెూ!
ఒక రోజు అమ్మ తండ్రి సీతాపతి పురోహితునితో...
ఒక బాలిక చెన్నకేశవ స్వామిగా, రాజ్యలక్ష్మి అమ్మవారుగా కనిపించి అంతలో బాలికగా మారిపోయింది
అంతేకాదు. ఒక ముత్తయిదువ నట్టింట్లో కూర్చొని కనిపించింది.
ఈ విచిత్ర సంఘటనలను విని పురోహితుడు విస్తుపోయాడు.
ఏమి ఈ విచిత్రం! ఆశ్యర్యంగా ఉందే!



అప్పటికే ముగ్గురు పిల్లలు పోవడంతో అమ్మకేమైనా అవుతుందని రంగమ్మకు భయం పట్టుకుంది.
ఎవరైనా చేతబడి చేసారేమో!
ఒకరోజు అమ్మ ఉయ్యాలలో చచ్చిన తేలు కనిపించింది.
బిడ్డకేమీ కాలేదమ్మా నువ్వు భయపడకు
ఒకరోజు సీతాపతి భోజనం చేస్తూ...
రోజూ వచ్చే పిల్లి ఈ రోజు ఇంకా రాలేదు
పిల్లి ఉయ్యాలలో పడుకుని ఉంది
కాదమ్మా... అది చనిపోయింది
అమ్మకి రెండు నెలలు.
ఇంకా ఎన్నో విచిత్రాలు జరుగుతాయి
అని విన్పించింది
తాతమ్మ అమ్మను గొల్ల నాగమ్మకు అప్పగించింది.
ఈరోజు ముద్దకుడుముల వేడుక చేసి అమ్మను నీ చేతిలో పెడుతున్నాను. ఇక నీవు పెంచవలసిందే



అమ్మకి ఎనిమిది నెలల వయసులో ఒకరోజు నాగమ్మ భోజనం చేస్తుంటే...
అమ్మా ఈ మెతుకు నువ్వు నోటిలో పెట్టుకుంటున్నావా? వద్దు! పద ఉయ్యాలలో వేస్తాను
తరువాత గొల్ల నాగమ్మ వద్ద అమ్మ బాల్యం చాలా వరకు గడిచింది.
ఒక రోజు అమ్మ ధ్యానంలో ఉండగా ఒకామె వచ్చి...
అయ్యో ఏమిటిది! ఏంనొప్పి వచ్చిందో
అని వైద్యుని పిలిపించారు.
కొంత సేపటికి అమ్మ కళ్ళు తెరిచింది.
ఏమిటీ కళ్ళల్లో ఆ కాంతి!
అమ్మ పద్మాసనంలో ఉన్నది
ఒకరోజు ప్రయాణంలో ఒకామెకు రైలు టిక్కెట్టు ఇచ్చి రక్షించింది అమ్మ.
భగవంతుడే రక్షిస్తాడనుకున్నా కాని ఈ చిట్టితల్లి రక్షించింది



ఒకసారి అమ్మకు అస్వస్థతగా ఉంటే...
ఈ మూలికను మెడలో కట్టుకో. ఇది తినకూడదు. తింటే చచ్చిపోతారు
ఆయువు తీరినవారు మందులతో ఎలా బ్రతకరో ఆయువు ఉన్నవారు అలాగే చావరు
అమ్మ ఆ మూలిక నమిలి మింగింది.
అరే ఏమీ కాలేదే!
అమ్మ ఒకసారి సముద్రం ఒడ్డున ఉండగా ఒక జాలరి చూసాడు.
ఈ జామపండు తిను
అంటూ అమ్మ నగలన్నీ దోచుకుని...
ఈ పిల్లను సముద్రంలో విసిరేస్తాను. పీడా పోతుంది
కానీ తానే సముద్రంలోకి పడి పోయాడు. ఏవో రెండు చేతులు బయటికినెట్టి అతన్ని కాపాడాయి.
అప్పుడతనికి అమ్మ మహిమ తెలిసింది.
అమ్మా! నన్ను క్షమించు
ఇలా ఎన్నో వింతలు జరుగుతుండగానే రంగమ్మ ఈ లోకాన్ని విడిచి వెళ్ళి పోయింది.




తాతగారు బాధగా...
ఇక నీకు అమ్మ లేదమ్మా!
అమ్మ ఇక్కడే ఉందిగా?
చిదంబరరావు అమ్మను తీసుకుని సీతాపతితో మేడ పైకి వెళ్ళారు.
అసలు చచ్చి పోవడం అంటే ఏమిటి తాతయ్యా?
దైవంలోకి వెళ్ళడం అమ్మా!
దైవంపంపిన మనిషి దైవంలోకి వెళితే మనకు ఏడుపెందుకు తాతయ్యా?
తాతగారు అమ్మవంక ఆశ్చర్యంగా చూశారు.
ఒక రోజు పెంపుడుపిల్లి చచ్చిపోయింది.
అది చచ్చిపోయింది. దాని శ్వాస ఆగిపోయిందమ్మా
ఓహో! శ్వాస ఆగిపోతే చచ్చిపోతారా?
అలాగని అమ్మ శ్వాసను బంధించింది. చిదంబరరావు ఆశ్చర్యపోయి అంతతో అర్థంచేసుకున్నారు.
ఏమిటీ విచిత్రం! ఏమిటీ సాధన! సాధ్యమే తానయిన అమ్మకు సాధన ఎందుకు?



ఒకరోజు అమ్మ గుడిలో ఉండిపోయింది. మరుసటి ఉదయం పూజారి వచ్చి. అమ్మను చూచి రాజ్యలక్ష్మి అమ్మవారుగా దర్శనమివ్వడంతో ఆమె పాదాలపై వాలిపోయాడు.
అమ్మ వెళ్ళిపోయాక ధర్మకర్త వచ్చాడు.
రంగాచారిగారూ! ఏమిటిది? ఆభరణాలు దొంగిలించి మళ్ళీ తెచ్చిపెడుతున్నారా! ఇక నీకు రావలసింది లెక్కచూసుకుని వెళ్ళు
రంగాచార్యులు అమ్మను వెతుక్కుంటూ బయలుదేరారు. అమ్మ ఒక నేరేడు చెట్టుకింద దర్శనమిచ్చింది
నీ వుద్యోగం నీకు వస్తుంది
ఆరోజు అమ్మ ప్రత్యేకంగా రంగారావుగారింటికి వెళ్ళింది.
ఎవరమ్మా నీవు?
నేను రంగాచార్యులవారి బంధువును. ఎవరో వాడి ఉద్యోగం తీసేసారట. వాడు చాలా మంచివాడు, యోగ్యుడు. ఆ గుడికి వాడిచేత అర్చకత్వం జరిపించుకునే యోగ్యత లేదు.
ఆ మాటలు రంగారావు గారికి అదృశ్య దేవత పలికినట్లు వినిపించాయి. అతడు రంగాచారికి క్షమాపణ చెప్పి,
నీవే అమ్మవారికి పూజచెయ్యి
అమ్మా! యీబిడ్డతో నీకీ దాగుడుమూత లెందుకు? నన్ను నీ ఒడి లోకి తీసుకో అమ్మా!
రంగాచారికి అంతకు ముందే అమ్మ కనిపించి మాయమవడంతో అంతా అమ్మ మహిమ అని గ్రహించాడు.
ఇప్పుడు నా ఒడిలోనే ఉన్నావు నాన్నా! నాఒడి వీడి ఎవరూ ఎక్కడికీ పోలేరు!



ఒకరోజు అమ్మ మర్రిచెట్టు కింద కూర్చున్నది.
ఏయ్ అమ్మాయ్ నీ పేరేమిటి?
పిలిచావుగా అదే నా పేరబ్బాయ్
ఆ పోలీసు పేరు మస్తాన్. అమ్మ మెడలోని గొలుసులాగాడు ఇవ్వమని
ఇస్తాను. అసలు నీ ఉద్యోగం ఏమిటి?
నన్ను క్షమించు అమ్మా
ఆ రాత్రి అమ్మ మేడమీద ఉండగా...
అమ్మా! ఆకలి..
అతని దీన స్థితిని చూచి అమ్మ అతనికి తన బంగారు గొలుసును ఇచ్చింది.
ఇది తాకట్టు పెట్టి డబ్బు జాగ్రత్తగా వాడుకో
మస్తాన్, మరొక పోలీసు అంకదాసు అమ్మను మర్రిచెట్టు దగ్గర దర్శించుకున్నారు.
అమ్మ దైవమో కాదో కాని అమ్మను చూచినప్పటి నుండి నాలో పెద్ద మార్పు కనిపిస్తోంది.
ఆ సాయంత్రం బిచ్చగాడు అమ్మ పాదాలపై బడి ప్రాణాలొదిలాడు.
నిన్న ఇతను భిక్షాటనకు వచ్చినపుడు కలిసాను. అదే ఇతనితో నా పరిచయం
అమ్మ అతని శవాన్ని ముద్దుపెట్టుకుంది. అంతే! అతను కళ్ళు నులుముకుంటూ లేచాడు.


అమ్మా! ఇతన్ని బతికించడం ద్వారా మాలో విశ్వాసాన్ని కలిగిస్తున్నావా!
అమ్మా! నీవిచ్చిన డబ్బుతో తాగి మాంసం కొన్నాను. నన్ను క్షమించు
ఒకసారి రైలులో ఎదురుగా కూర్చున్న అబ్బాయి చెయ్యి బయటికి పెట్టాడు. కిటికీ చెక్క అతని చేతిపై పడింది.
అక్కడ చేరిన వారంతా ఇంతటితో ఇతనికి లోకంతో ఋణం తీరిపోయింది అన్నారు. అతని తాత ఏడ్వసాగాడు.
పొన్నూరులో రైలు ఆగగానే పిల్లవాడి తాత ప్లాట్‌ఫారం పైన ఏడుస్తూ కూర్చున్నాడు.
ఎందుకు తాతా బాధపడతావు?
నీ మనవడు బతికి లేస్తే ఈ ఉంగరం వేలికి తొడుగు
ఇంకా ఏం బతుకుతాడమ్మా పోయిన బిడ్డ?
అంతలో పిల్లవాడు లేచి కూర్చున్నాడు.
ఆపదలను కలిగించేదీ, ఆపదలనుండి బయట పడేసేదీ, నీ మనవడిని బతికించిందీ ఒక్కడే నాయనా
తాతా! పిల్లవాడిని తీసుకో ఈ రాత్రికి ఖాసింతోసహా భావనారాయణ స్వామి ఆలయంలో ఉండి రేపు ఉదయం వెళదాం
నీ మాటలు వింటుంటే వేదవాక్యాలు విన్నట్లున్నదమ్మా
ముసలాయనకి తన మనవడిని రక్షించింది అమ్మయే అన్న భావన కలిగింది.




తాత అమ్మ ముఖంలోకి చూచాడు. ఆశ్చర్యం! తాతకు బాలకృష్ణుడు కనిపించాడు.
అంతలో పిల్లాడు లేచి అమ్మ పాదాలపై పడ్డాడు.
నేను అమ్మ దగ్గరకు పోతాను. నాకు ఉంగరం యిచ్చిన అమ్మ కావాలి
అమ్మ అతనికి మోక్షాన్ని ప్రసాదించి తనలో ఐక్యం చేసుకుంది.
పిల్లాడి శవాన్ని చూసి...
అయ్యో! ఇప్పుడేమిటి? ఈ శవాన్ని ఏం చెయ్యటం?
అమ్మ పిల్లాడిని భుజానవేసుకుని ముందుకు నడచి కొంత దూరం వెళ్ళి ఒకచోట కిందకి దించింది.
అమ్మ అక్కడున్న పార తీసుకుని గుంట తీసి పిల్లాడిని పడుకోబెట్టింది. ఆ స్థలంలో ప్రస్తుతం పొన్నూరులో సహస్రలింగాలయంలోని అమ్మవారి విగ్రహం ఉన్నది.
అంతలో...
నేను పొరపడ్డానమ్మా! నన్ను క్షమించు. నీవు సర్వసృష్టి స్థితి లయ కారిణివమ్మా
అంటూ తాత అమ్మ పాదాలపైబడి మోక్షాన్ని పొందాడు.
ఖాసిం అక్కడ కనబడ్డ రైతును పిలవడంతో అతడు వచ్చాడు. అతని పేరు దేగల కోటయ్య.
ముసలాయన, పిల్లాడు పోయారు. వీళ్ళను పూడ్చిపెట్టించు. ఇదిగో ఈ రూపాయి తీసుకో



అమ్మను భుజం మీద ఎక్కించుకుని ఖాసిం బయలుదేరాడు. దారిలో ఒక చిన్న పాప గుడ్డలు సరిగాలేక కనిపించింది.
అమ్మ చివాలున కిందకి దిగి తన ఒంటి మీదున్న గౌను తీసి పాపకు యిచ్చింది.
తాతగారు ఇక్కడ ఇళ్ళల్లో బట్టల మూటలు యిచ్చి ఉంటారు. నువ్వు వెళ్ళి నా బట్టలు తీసుకురా
సరేనని ఖాసిం కావూరి వెంకయ్య ఇంటికి వెళ్ళి అమ్మ బట్టలు తీసుకు వచ్చాడు.
ఇద్దరూ ఇల్లు చేరారు. అమ్మను నాగమ్మ తన ఇంటికి తీసుకు వెళ్ళింది. అమ్మ ఆ ప్రాంతాలు చూస్తూ తన చరణాలతో పునీతం చేసింది.
నాగమ్మ కూతురు సుబ్బలక్ష్మి కూడా వచ్చి అమ్మను చూసి సంతోషించింది.
అంతలో ఖాసిం వచ్చి...
అమ్మా! నిన్ను నాన్నగారు తీసుకు రమ్మన్నారు
అబద్ధాలాడకు. తాతమ్మ రమ్మన్నది
ఖాసిం ఆశ్చర్యపోయాడు.
రంగమ్మ సంవత్సరీకాలు పూర్తి కాగానే అందరూ బాపట్ల ప్రయాణమైనారు.




ఒకరోజు అమ్మ చింతలతోపుకు వెళ్లింది. ఒక చెట్టు ఎక్కింది.
అంతలో గంగరాజు పున్నయ్య అటుగా వచ్చి...
ఈ చెట్టు వేసింది నేనే
అమ్మ ఆ మాట విన్నది.
తాతగారూ!
పున్నయ్య తల పైకెత్తారు. పైన కృష్ణుడు! అంతే..
తన్మయత్వంతో నృత్యం చేయసాగాడు. అమ్మ దగ్గరకు రాగానే అమ్మను భజాలపైకి ఎక్కించుకున్నాడు
మరిడమ్మ బయటకువచ్చి...
ఏరా పున్నయ్యా! నీ వద్ద కృష్ణమూర్తి ఉంటాడుగా
ఉన్నాడు. ఇదిగో ఈ ఆకారంలో
తర్వాత అమ్మ అతనికి మోక్షాన్ని ప్రసాదించింది.
ఒక రోజు చిదంబరరావుగారు అమ్మతో...
అమ్మా పున్నయ్యగారి సంగతి చెప్పమ్మా
ఇప్పుడు నీ స్థితి ఏమిటో నిన్న పున్నయ్యగారి స్థితీ అదే!
అంతకన్నా వివరణ అమ్మకు ఇష్టం లేదని తెలిసిపోయింది.



అమ్మ హఠాత్తుగా...
మేము ఇటు తెనాలి వెళతాము. మీరు అటు బాపట్ల వెళ్ళండి. నిన్ను మీ నాన్న బలవంతంగా తీసుకు వెళ్ళమన్నాడు
నాకు మళ్ళీ మన్నవ పోదామని ఉంది తాతగారూ
అది విని చిదంబరరావుగారు...
మీ నాన్న నిన్ను తీసుకు వెళ్ళమని తనతో చెప్పాడటమ్మా
ఓహో! అదా! మరట్లా చెప్పరేమిటి?
అంతలో అమ్మ అమ్మమ్మ జానకమ్మగారు...
ఇంతమంది మనుమలూ మనుమరాండ్రూ ఉండగా అది రాకపోతేనేం?
అందుకనే నేను రాను
అనిర్వచనీయమైన శక్తి గలదానవు నీకు నా ఆశీర్వచనాలెందుకమ్మా?
మీమాట నాకు ఆశీర్వచనంగా ఉండాలి
బాపట్ల వెళ్ళడానికి అందరూ రైల్వే స్టేషనుకు చేరి, రైలు ఎక్కాక
అసలా ఆలోచన ఎందుకొచ్చింది తాతగారూ?
అమ్మా పున్నయ్య గారి గురించి...
నీ సర్వజ్ఞత్వము సామాన్యం కాదమ్మా, నీవు ఆది శక్తివి, లోక జననివి
రైలు బాపట్లలో ఆగింది. అందరూ ఇల్లు చేరారు.



అందరూ తిన్నారు కాని అన్నయ్య అన్నానికి రాలేదు.
మరిడమ్మ ఆశ్చర్యంతో...
అదేమిటమ్మా?
వాడు అన్నం తినకపోతే బాధపడే తల్లి పోయింది. కానీ ఎవరు అన్నం తినక పోయినా బాధపడే తల్లి ఉన్నది.
మరిడమ్మ ఆశ్చర్యపోయింది.
చిదంబరరావు గారు రాగానే...
ఆ విషయమే తాతమ్మతో మాట్లాడుతున్నాను. నేను ఇప్పుడే వస్తాను.
అన్నయ్య అన్నానికి రాలేదు. ఎక్కడైనా కనిపించాడా?
వెంకట సుబ్బారావుగారు జానకమ్మ తెనాలి బయలుదేరుతూ సీతాపతిగారి వద్దకు వచ్చారు.
వాళ్ళు స్టేషనుకు వెళ్ళే లోపల అమ్మ అక్కడికి చేరింది.
తాతయ్యా నాకొక కానీ ఇవ్వు.
పో.. అమ్మాయి పో...!
అంతలో చిదంబరరావు అన్నగారు మర్చిపోయిన పర్సు తీసుకుని వచ్చారు.
నాకు ఒక కానీ ఇవ్వండి, మీకు కావలసిన వారిని చూపిస్తాను.
ముసుగులో ఉన్నది అమ్మ అని తెలియగానే అందరూ ఆశ్చర్యపోయారు. రైలు ఎక్కే సంగతి మర్చిపోయారు.





అన్నదమ్ములిద్దరూ ఆలోచనలో పడ్డారు. అంతలో బండి ముందుకు కదిలి వెళ్ళిపోయింది. వాళ్ళ సామానంతా అందులో ఉండిపోయింది.
తరువాత...
చిదంబరం! ఇప్పుడు ఇంకొక ట్రైన్ వస్తుంది.
మరి మన సామాను?
ప్రాప్తం ఉంటే వస్తాయి లేకపోతే లేదు.
చిదంబరరావుగారు ఇచ్చిన పర్సుతో జానకమ్మ వెంకట సుబ్బారావు తెనాలి వెళ్ళారు.
ఇంటికి వెళ్ళేసరికి వాకిట్లో వారి సామాను కనబడింది. ఎవరో ఎరిగినవారు వాటిని ఇంటికి చేర్చారు.
వారిని ట్రైన్ ఎక్కించి ఇద్దరూ ఇంటికి వచ్చారు.
అసలు కృష్ణుడంటే చెప్పమ్మా!
కృష్ణుడంటే గృష్ణుడు అంటే గుణము లన్నింటికీ ఆధారమైన వాడు. గుణములంటే గణితము.. రెండు కళ్ళు, రెండు కాళ్ళు, పంచభూతాలు.. ఇలా ప్రతిదీ గణితమే. అన్నిటికీ కర్త కృష్ణుడే.
మరి రాముడంటే అమ్మా!
విరామం లేనిదే రామం. సృష్టికీ, కాలానికీ దేనికీ విరామం లేదు. ఆ సమయంలో ఆ అవతారం అవసరమైంది. తనలో శక్తి సీతయై లోకమాత అయ్యింది.
నీ అవతారమేమిటో చెప్పమ్మా?
మీరే అన్నారుగా బ్రహ్మాండం అని. మీ చేతిలో, మీ కలంలో ఉన్న భావాన్ని మీరే చెప్పగలుగుతారు.




చిదంబరరావు, అమ్మ ముఖం కడుక్కుంటూ ఉండగా పనిపిల్ల నల్లి నీళ్ళు కాచడం ప్రారంభించింది. అమ్మ నల్లి వద్దకు వచ్చి...
నల్లీ! నీళ్ళు యిస్తావా?
ఇంకా కాగలేదమ్మా
నీవు అందరి ఇళ్ళల్లో ఉండే చిన్నపిల్లల్లా ఉండవమ్మా!
అంతలో మొగలిపువ్వు వాసన గుబాళించింది. నల్లి కళ్ళు ఆనందంతో మెరిశాయి.
నీలో ఏదో దైవత్వము నాకు కనిపిస్తున్నది. నీవు మరియావే అనుకుంటాను.
అమ్మ సర్వత్రా వ్యాపించి ఉన్నదన్న విషయంలో ఆమెకు బాగా నమ్మకం కుదిరింది.
ఒకరోజు సీతాపతి తాతయ్య, రాఘవరావు గారు, అమ్మ తెనాలి బయలుదేరారు. బ్రిడ్జి దాటగానే...
బండి ఎంతకు కడతావు అబ్బాయి?
అమ్మ ఎద్దును నిమరసాగింది.
ఏయ్! ఆ ఎద్దును ముట్టుకోకు
తర్వాత వ్యాధితో బాధపడుతున్న ఆ ఎద్దుకు మోక్షాన్ని ప్రసాదించింది అమ్మ.
అంతలో ఎవరో విసిరిన రాయి అమ్మ కాలికి తగిలి రక్తం కారసాగింది. అది చూచి ఖాదర్‌వలి అన్నాడు.
అమ్మా! నా గుర్రపు బండి ఎక్కండి.
ఐదు నిముషాల్లో అందరూ ఇల్లు చేరారు.



అమ్మను చూడగానే అందరికీ రంగమ్మగారు గుర్తుకు వచ్చి కళ్ళు చెమ్మగిల్లాయి.
ఆ సాయంత్రం లక్ష్మణా చార్యులుగారు వచ్చారు. వారు అమ్మను చూచి...
అమ్మా నీవు నాకు స్వప్నంలో కనిపించావు. నా తండ్రి నరసింహస్వామిగా సాక్షాత్కరించావు.
ఇద్దరూ ఆచార్యులుగారి ఇంటికి బయలుదేరారు. అమ్మను దేవతార్చన చేసేచోట కూర్చోబెట్టారు. ఆరోజు ఏకాదశి.
తరువాత ఆచార్యులు
అసలు నీవు ఎవరు తల్లీ! ప్రపంచమంతా నీవుగానే అగుపిస్తుందమ్మా. నా అనుభవాన్ని ఇంట్లో వాళ్ళకు చెప్పమంటావా తల్లీ!
చెప్పినా అది వారి అనుభవం కాదుగా నాయనా.
ఇద్దరూ చిదంబరరావుగారి ఇంటికి బయలుదేరారు. హఠాత్తుగా ఇద్దరి మధ్యలో సర్పం.
అయ్యో! ఈ సర్పం నిన్ను చుట్టేసుకున్నదేమమ్మా?
ఇది మామూలు సర్పంకాదు. నాగేంద్రుడు.
ఆ నాగేంద్రుడే నాగేశ్వరుడై వస్తాడు. వాడే నాకాధారం. వాడి ఆకారమే నేను.
అమ్మా! ముగ్గురమ్మల మూలపుటమ్మా! నీకు ఆధారమేమిటమ్మా!


ఆనాడు నరక చతుర్దశి.
అసలు పండగంటే ఏమిటి తాతయ్యా?
అందరూ పిండివంటలు చేసుకుని తృప్తిగా భోజనం చేసి గడిపేదే పండగ.
ఇది దుర్మార్గుడైన రాక్షసుని పరమాత్ముడు వధించిన రోజు.
పరమాత్మ నామరూపాలు లేనిదిగా! మరి పరమాత్మ అనేది నామమేగా.
భగవంతునికి కూడా దుర్మార్గులున్నారా? మరి నేను స్నానానికి వెళతాను వచ్చిన తర్వాత నాకీ సంశయం తీర్చాలి.
తలంటి పోస్తున్నప్పుడు అమ్మ కళ్ళల్లో నురగ పడుతున్నా అమ్మ తదేకంగా దృష్టి సారించి చూస్తున్నది.
అమ్మ దృష్టి ఏదో ప్రమాదం జరుగుతుంటే చూస్తున్నట్లు తోచింది. అంతలో ఒకామె చిదంబరరావు గారింటికి పరుగెత్తుకు వచ్చింది.
మీ కోడలికి ఎట్లాగున్నది?
అమ్మ ప్రశ్న విని అందరూ ఆశ్చర్యపోయారు.
వచ్చినావిడ కోడలికి ప్రమాదం జరిగిందని తెలుసుకుని ఆమెను అమ్మకు చూపించితే ప్రయోజనం ఉండవచ్చునని భావించారు చిదంబరరావు.
ఆమెకు ప్రాణాపాయం తప్పిందని తెలుసుకుని చిదంబరరావు సంతోషించారు.





చిదంబరరావుగారు అందరినీ ఆచార్యులుగారి ఇంటికి పంపించి మేడమీదకు వచ్చాడు.
రాగానే రోజా రంగు చీరతో ఊదా రంగు రవికతో ఒక ముత్తయిదువ కనిపించింది.
ఆమెను చూచి ముత్తమ్మ అనుకుని...
ఎప్పుడు వచ్చారు?
అంతలో రూపం మారి అభయ హస్తంతో చేతిలో చెఱకు గడతో అమ్మవారు కనిపించారు.
అంతలో రకరకాలుగా మార్పులతో ఎవరెవరో కనిపించారు.
చిదంబరరావుగారు పెద్దగా కేకలు పెట్టి క్రిందపడి ఉండగా వారికి 'సహజ సహనం' అనే అక్షరాలు కనిపించాయి.
అంతలో అమ్మ వచ్చింది.
ఇంటికేవో దోషాలు ఉన్నాయి. ఇల్లు పడగొట్టించాలి.
ఇల్లు అనవసరంగా పడగొట్టకండి.
సరేనమ్మా! మీ అత్త ఎంత గందరగోళం చేసినా ఇల్లు పడగొట్టనమ్మా.
అందరూ దీపాలు వెలిగించి పండగ జరుపుకున్నారు. రాఘవరావు (అమ్మ అన్న గారు) కూడా వచ్చి పాలుపంచుకున్నారు.


ఒక తోటలో ఒక పుట్ట ఉన్నది. నాగుల చవితి రోజు అమ్మ వెళ్ళి అందులో నీళ్ళు పోసింది. చటుక్కున నాగేంద్రుడు పైకి వచ్చాడు.
భయపడి అందరూ అక్కడ నుంచి వెళ్ళిపోయారు. అమ్మ నాగేంద్రుడి సమీపానికి వెళ్ళి ముఖంలో ముఖం పెట్టి...
తాతగారూ వానకు తడుస్తున్నారు. ఈ పడగ నీడలో చేరదామా?
సృష్టికీ మానవులకూ వ్యతిరేకమైన జంతువులతో సాంగత్యమేమిటమ్మా?
ఇద్దరూ కలిసి ఇంటికి వచ్చారు. అన్నపూర్ణమ్మగారు వారికోసం నిరీక్షిస్తున్నారు. మళ్ళీ చినుకులు ప్రారంభమయ్యాయి.
వర్షానికి బిచ్చగాళ్ళు కొందరు గబగబా పంచలోకి వచ్చి చేరారు.
అమ్మ వాళ్ళకు అన్నం ఇచ్చి...
ఉండండి పులుసు ఇస్తాను.




తాతగారి నాలుగు ధోవతులు, తనవి నాలుగు గౌనులూ వాళ్ళకు అమ్మ ఇచ్చి...
గబగబా వెళ్ళండి ఎవరైనా చూస్తారు.
భారతీదేవి అమ్మను పిలిచి...
బజారుకు వెళ్ళి దారము, సూది కొనుక్కురా!
బ్రహ్మాండంవారి సత్రం దగ్గరకు వచ్చేసరికి అక్కడ అమ్మ అన్నం పెట్టిన భిక్షకులు కలిసి భోజనం చేస్తూ కనిపించారు.
అమ్మ మనసులో సంకల్పం కలిగింది.
దేవాలయం లేని గ్రామాన దేవాలయం, సత్రం నిర్మించాలి.
ఒకసారి అందరూ తిరువళ్ళూరు వెళ్ళారు. అమ్మ కోనేరులో ఈదుకుంటూ వెళ్ళి మండపం మధ్యలో కూర్చున్నది.
అక్కడ కాషాయ గుడ్డలు ధరించిన మనిషి...
ధన్యుడవు నాయనా! దేవతను కన్నావు.
అమ్మకు జ్వరం రావడంతో అందరూ మద్రాసులో ట్రైన్ ఎక్కి బాపట్ల చేరారు.



బాపట్లలో ట్రైన్ దిగి సీతాపతి గారు చిదంబరరావు ఇంటికి వచ్చారు.
మీ అన్నయ్య ఉపనయనం ఇక వారం రోజులుంది. నేను మన్నవ వెళ్ళి వస్తాను.
జ్వరంతో ఉన్నా అమ్మ కూడా బయలుదేరింది. ఇద్దరూ రైల్వేస్టేషనుకు వచ్చారు.
అంతలో... షేక్ మౌలా సాహెబ్ వచ్చి...
ఇదిగోనయ్యా పైకం. ఎవరో నేను లేని సమయంలో వచ్చి మీరు డబ్బు అడిగారని చెప్పారు.
అతడు చెప్పింది విని తాతగారు ఆశ్చర్యపోయారు.
తెల్లవారుఝామున అమ్మ అన్నయ్య రాఘవరావు ఉపనయనం జరిగింది.
దానికి తాతగారి చెల్లెలు కనకదుర్గమ్మ, భర్త బ్రహ్మాండం సుబ్బారావు వచ్చారు.
అక్కడి నుండి అందరూ రేటూరులో నాగేశ్వరరావు (నాన్న) గారి ఉపనయనానికి బయలుదేరారు.
పదహారు రోజుల పండగ అనంతరం అందరూ మన్నవ వెళ్ళడానికి బయలుదేరారు.


అమ్మ రామచంద్రరావుగారి ఇంటికి వెళ్ళింది. అక్కడ గుండేలురావు పక్షవాతంతో బాధపడుతున్నాడు.
అమ్మ గుర్రపుబండి దిగి సరాసరి గుండేలురావు మంచం వద్దకు వెళ్ళి పండు తీసి అతనికి ఇచ్చి కలుషితమైన వస్త్రాలు మార్చింది.
అతను రామభక్తుడు కావడంతో తనను రాముడే అనుగ్రహించాడని భావించాడు.
పక్కలో ఉన్నది ఒక అమ్మాయి కాదు. మనం ఒక దివ్యశక్తి సన్నిధిలో ఉన్నాము.
అలా పదిహేను రోజులు సపర్యలు చేసి అమ్మ అతనికి మోక్షాన్ని ప్రసాదించింది.
ఇరవై సంవత్సరాల బాధల నుండి విముక్తుడయ్యాడు.
అమ్మ గుంటూరులో ఒక స్వామివారి ఆశ్రమానికి వెళ్ళింది. అలా రోజూ వెళ్ళసాగింది.
ఏమిటీ? ఈ అమ్మాయి ఏమీ మాట్లాడదు. కానీ ఆ వర్చస్సు, ఆ అలౌకికతా ఏమిటీ ఆశ్చర్యం?
స్వామి వారు 31వ రోజున అమ్మను పలకరించాడు.
అమ్మ చెప్పిన మాటలకు దిగ్భ్రాంతి చెందాడు.
ఏమిటీ పాండిత్యం?
ఇక వెళ్ళి వస్తాను.
అక్కడ సెలవు తీసుకుని అమ్మ ముందుకు సాగింది.



ఒకరోజు... వీధి వెంట పాకీ బండి వెళు
తోంది. వాళ్ళ వెంట ఉన్న చిన్న బాబు
కాలికి రాయి తగిలి కింద పడ్డాడు.
అంతలో రెండు గేదెలు పరుగెత్తుకు రావడం చూచి
అమ్మ ఒక్క ఉదుటున వెళ్ళి బాబును ఎత్తుకుంది.
ఇది చూచి అన్నపూర్ణమ్మ...
ఈ పిల్లవాణ్ణి భుజాన వేసుకున్నావే!
స్నానం చేసి ఇంట్లోకి రా!
నీ పిల్లాడి వల్ల మా
బ్రాహ్మణత్వం మట్టిలో కలిసింది
అవును. బ్రాహ్మణత్వం మట్టిలో
కలిసింది గనుకనే మీరు ఆ
పిల్లాణ్ణి ఎత్తుకోలేదు
ఈ మాట విని
వెంకటసుబ్బారావుగారి
కి ఆనందం కలిగింది.
అక్కడ ఉన్న జీతగాడు...
ఆమెకు కులభేదం లేదమ్మా.
మొన్న అరుగుమీద ఇడ్లీ
నాకు పెట్టి తాను తిన్నది.


అమ్మ ప్రతిరోజు ఆలయంలోనో లేక గంగరాజు పున్నయ్య గారి తోటలోనో కాలక్షేపం చేసేది.
ఒకరోజు అమ్మ చింతచెట్టు కొమ్మపై కూర్చొని ఉన్నది.
అక్కడికి తురుమెళ్ళ వెంకటప్పయ్య గారు వచ్చి తల పైకెత్తారు. ఆయనకు ఇష్ట దైవమైన సత్యనారాయణ స్వామి కనిపించారు.
అంతలో ఒక గొడ్లు కాచుకునే పిల్లవాని వలె కనిపించాడు.
ఎవరు నువ్వు?
సమాధానం లేదు.
ఎవరైతే నాకేంలే! నా ఇష్టదైవం కనిపించాడు. అనసూయ మామూలు పిల్ల కాదు.
ఒక ఏకాదశి నాడు వెంకటప్పయ్యగారు సత్యనారాయణ వ్రతం జరుపుకుంటున్నారు.
ఈ రోజు ఆశ్లేషా నక్షత్రం గదా! నేను పుట్టింది ఈ రోజే. మీరు చేసేది నా పూజయే!


అమ్మ మామయ్య (మేనత్త భర్త) బ్రహ్మాండం సుబ్బారావుకు జబ్బు చేసింది. అందరూ చూడడానికి వెళ్ళారు.
ఒకరోజు సుబ్బారావుకి ఆయాసం ఎక్కువయింది.
అమ్మ దొడ్లోకి వెళ్ళి తులసిదళాలు తెచ్చి...
ఇవి నమలండి. కొంచెం తగ్గుతుంది
సుబ్బారావు వాటిని నములుతూ...
నీకీ వైద్యం ఎవరు చెప్పారమ్మా?
మీ ఆవేదనే చెప్పింది.
కొంతసేపటికి సుబ్బారావు అమ్మ ముఖంలో ముఖం పెట్టి చూచి కళ్ళు మూశారు.
వెంటనే ఒక మెరుపు మెరిసి అమ్మలో లీనమైపోయింది.
ఈ దృశ్యం చూస్తూ అందరూ...
నీవు బ్రహ్మాండం వారి కోడలివీ, బ్రహ్మాండానికి తల్లివీ కాక తప్పదేమో అమ్మా!



మన్నవ శివాలయంలో ఒక పుట్ట ఉన్నది. అక్కడ అనేకులు ప్రదక్షిణలు చేసేవారు. నాగుల చవితి నాడు పాలుపోసేవారు.
చెన్నకేశవ స్వామి ఆలయంలో ఒక అర్చకుడున్నాడు. అతడు సర్ప మంత్రవేత్త అతను ఇది చూచి నవ్వుకునే వాడు. అతను ఒకరోజు పుట్టలను పగులగొట్టించి రెండు పాములను రెండు చేతులతో పట్టుకుని వీధిలోకి వచ్చాడు.
మీరు దేవుడని పూజిస్తున్నది ఈ పాములనే కదా...
అయ్యో! సాధుత్వం గల ఈ పాములను అర్చిస్తే తప్పేముంది
మీ అందరి ఎదుట వీటిని చంపుతాను, ఎక్కడైనా ఇవి దేవుళ్ళవుతాయా?
ఈ మాటలు వినిపించుకోకుండా పాముల కోరలు పెరకబోయి అవి గుచ్చుకోవడంతో కిందపడి మరణించాడు. అందరూ నాగేంద్రుని హత్యా దోషమే అనుకున్నారు.
ఈ వార్త విని నాగేంద్రుని ఆరాధించే ఒకామె దు:ఖంలో మునిగిపోయింది.
దు:ఖించవద్దు. నాగేంద్రుడంటే పాము అనే కాదు, మన వెన్నంటి కాపాడేదే!
అమ్మ ఆమెకు నాగేంద్రునిగా దర్శనమిచ్చింది.
అమ్మా! నాకోసం వచ్చావా? నన్ను నీలో కలుపుకుంటున్నావా?
అమ్మ ఆమెకు మోక్షాన్ని ప్రసాదించింది.


ఒకసారి కూతురు భారతిని తీసుకుని చిదంబరరావు పావులూరు ఆంజనేయస్వామి గుడి సత్రంలో బస చేశారు.
అక్కడ ప్రసాదం ఇతరులకు పెట్టే సంప్రదాయం లేదు.
కాని అమ్మ అక్కడ అన్నీ దాచుకుని బాటసారులకు, పనివాళ్ళకు ఇచ్చేది.
ఒకరోజు భారతికి కాళ్లు పిసుకుతూ పచ్చడి రుబ్బే పని చేయలేకపోయింది. ఆ రోజు అనేకులు ఇంటికి వచ్చి...
అమ్మాయిగారు ఉన్నారా?
అమ్మాయిగారు ఉన్నారా?
ఇవాళ ఆకలికి ఎంత మంది అల్లాడుతున్నారమ్మా! అలా కాళ్లు పిసుకుతుంటే నీ చేతులు ఎంత కందిపోయాయో!
మరి మీ కోసం రుబ్బే పచ్చడికో?
నీవా అమ్మా పచ్చడి రుబ్బేది?
అంతలో గోపన్న వచ్చి...
నిజమే. అమ్మాయిగారే నూరతారు. నేను చూశాను.



మా తల్లి ఎంతమంది కడుపుల్లో మంట చల్లారుస్తున్నదో!
ఇప్పుడే ఇట్లా ఉంది, ముందు ఎట్లా ఉంటుందో?
పొద్దుగూకాక రామాచార్యులు వచ్చారు.
అందరూ ఈ అమ్మాయిని గురించి చాలా ప్రత్యేకంగా చెప్పుకుంటున్నారండి.
ఈ అమ్మాయికి బీదలంటే చాలా ప్రేమట, అందరికీ అన్నమూ, పచ్చళ్ళూ దానం చేస్తుందట.
ఎవరు ఎట్లా భావిస్తే అట్లా మూర్తీభవిస్తుంది ఆ తేజస్సు.
మొన్నొక కుర్రాడు అన్నాడు తాను ఉపాసించే ఆంజనేయస్వామి ఈ అమ్మాయిలా కనబడుతూ ఉంటాడని.
మొన్న క్షయ రోగి చేతిలో డబ్బుల్లేక చాలా దూరం నుండి వచ్చాడు. అతనికి అమ్మ తన మెడలోని రెండు కాసులు తీసి ఇచ్చింది.
నేను ఎవరికి ఏమి ఇచ్చినా అది దానం అనుకోవడం లేదు. వారి వస్తువు నా దగ్గర ఉన్నది, వారిది వారికే ఇస్తున్నాను.


ఒకరోజు తెల్లవారే సరికి అమ్మ కాళ్ళు ఉబ్బి ఉన్నాయి. తాతగారు ఆందోళన చెందారు.
ఒకచోట ఉండే మమకారమే విస్తృతమై సర్వత్రా వ్యాపిస్తే అదే మాధవత్వం అవుతుంది తాతా.
పరిమితమైన మమకారం మానవత్వాన్ని సర్వత్రా ఉండే మమకారం మాధవత్వాన్ని గుర్తింపజేస్తాయి
ఏమిటమ్మా ఇప్పుడన్న మాటలు?
ఆస్పత్రికి వెళదామా అమ్మా!
నే రాలేను తాతగారూ కాళ్ళు పట్టుకుంటున్నాయి.
నాకు భక్తులు ఎవరూ లేరు... అందరూ బిడ్డలే!
ఎవరు? భక్తులా!
అయితే మమకారాన్ని చంపుకోవాలా?
పెంచుకోమంటాను. నీ మనవరాలిని చూచినట్టే అందరినీ చూడండి. అలాగే అందరి గురించీ దు:ఖించండి
పిచ్చి తాతగారూ! నాకు నయం కాదనుకుంటున్నారా? నేను చేయవలసిన పనులు చాలా ఉన్నాయి.
మూడు నెలల తరువాత అమ్మ ఆరోగ్యం కుదుట పడింది.


ఒకరోజు కోపదారి సీతాయమ్మ గారు నిరాహారదీక్ష వహించారు.
ఏమమ్మా సన్యాసమ్మ గారూ! ఆహారం తీసుకోరా?
నేను సన్యాసిని కాదు
మరి ఏమనాలో తెలియక అన్నాను
అవతలకు పో! అనవసరంగా మాట్లాడకు.
ఎవరు పోవలసి వస్తుందో?... సరే గురువు గారూ అనాలా
శిష్యురాలైన సుభద్రమ్మ గారికి జబ్బు చేస్తే సీతాయమ్మ బాపట్ల ప్రయాణమయింది. బండి వెళ్ళిపోయింది.
ఆ సాయంత్రం అందరూ ఆనందాశ్రమానికి వెళ్ళారు. ఆశ్రమం ఎంతో ప్రశాంతంగా ఉంది.
లక్ష్మీకాంతయోగి గారు పడక కుర్చీలో ఆసీనులై ఉన్నారు. అందరూ ఆయనను బాబుగారు అంటారు.


మరునాడు అమ్మ, తాతమ్మ పెనుగుదలపాడు బయలుదేరారు. రాత్రికి వారు శ్రీరంగపురం చేరారు. పడుకోవడానికి ఇళ్ళు వెతికారు.
చివరికి ఒక బ్రాహ్మణుడి ఇంట బసచేశారు.
అమ్మ నిద్రిస్తుండగా, ఆ ఇంటి ఇల్లాలు అమ్మలో దివ్యత్వాన్ని గమనించి అమ్మ పాదాలు వత్తసాగింది. అప్పుడు...
ఈ అమ్మాయి దేవతలా ఉంది.
అమ్మ శిరస్సు వెనుక భాగంలో ఒక తేజోచక్రం కాంతి ప్రభలు వెలువడి ఆమె హృదయానికి తాకి అనందం కలుగ జేశాయి.
క్రితం జన్మలో ఏం పాపం చేశామో, ఈ జన్మలో పిల్లలు లేరు.
తెల్లవారే సరికి ఆ పిల్ల ఒంటి మీద బంగారం ఊరు దాటిస్తే సరి
ఈ మాటలు అమ్మ విన్నది. ఆ రాత్రి తన నగలన్నీ తీసి ఆమె దోసిట్లో కుమ్మరించింది.
నాకు తల్లి మోజు, మీకు పిల్లల మోజు, మీ అక్కకు ధనం మోజు. ఇది ఆమెకే అర్పణ చేయండి.
తమ తప్పు తెలుసుకుని అందరూ ఊరు బయటిదాకా వచ్చి సమర్యాదగా పంపించారు.


ఒకసారి అమ్మ నడుచుకుంటూ మన్నవ వెళ్తుంటే ముందున్న బండిలోని వారు అమ్మను బండిలోకి ఎక్కించుకున్నారు.
అలా ఎక్కించుకునేటప్పుడు వాళ్ళు తలా ఒక మాట అన్నారు.
ఏదో మార్పు కనబడుతున్నది. కాని గుర్తించలేక పోతున్నాను.
నిన్నటి పిల్లలాగే ఉన్నావు. కానీ పోలికలు లేవు
అమ్మా! కనకదుర్గా! నువ్వేనా!
బండి నడిపే వాడు తన్మయుడైనాడు.
నీకు అన్నం మూడుసార్లు పెడతారా?
పెడతారమ్మా. పదిహేను రూపాయలిస్తారు. దానితో మా చెల్లి పెళ్ళి చేస్తాను.
అవి పెళ్ళికి చాలవు. ఈ ఉంగరం తీసుకో
వద్దమ్మా! నేను చాలా చెడ్డవాడిని.
అమ్మ నవ్వి...
మనుషులందరూ మంచివాళ్ళే నాన్నా. చెడ్డవాడు ఎవడైనా ఉన్నాడూ అంటే మనకా చెడ్డతనాన్ని ఇచ్చిన భగవంతుడు మాత్రమే.
బండివాడు ఈ మాటలు అర్థంకాక మౌనంగా ఉండిపోయాడు.



జిల్లెళ్ళమూడిలో జరిగే ముఖ్య కార్యక్రమాలు :

జనవరి 1వ తేది	: న్యూ ఇయర్ డే
ఫిబ్రవరి 17	: శ్రీ నాన్నగారి ఆరాధన - ధాన్యాభిషేకం
చైత్ర శుద్ధ ఏకాదశి	: అమ్మ జయంతి - అనసూయావ్రతాలు
మే 5	: అమ్మ కళ్యాణదినోత్సవం, ఉపనయనాలు
జూన్ 12	: అమ్మ ఆలయ ప్రవేశం, అన్నాభిషేకం
ఆగస్ట్ 15	: అన్నపూర్ణాలయ వార్షికోత్సవం
అక్టోబరు	: నవరాత్రి విశేష పూజలు
కార్తిక బహుళ షష్ఠి	: శ్రీహైమవతీ దేవి జయంతి - లలితా కోటి నామ పారాయణ
డిసెంబర్ 25	: క్రిస్మస్



జిల్లెళ్ళమూడి ఎలా చేరుకోవాలి?

గుంటూరు జిల్లాలో విజయవాడ - చెన్నై రైలు మార్గంలోని బాపట్లకు 14 కి.మీ. దూరంలో జిల్లెళ్ళ మూడి వుంది. బాపట్ల రైల్వేస్టేషన్‌లో దాదాపు అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగుతాయి. రోడ్డుమార్గంలో అయితే గుంటూరు నుండి చీరాల వెళ్లే బస్సులో బాపట్లలో దిగాలి. బాపట్ల రైలు స్టేషనునుండీ, బస్టాండునుండీ జిల్లెళ్లమూడి చేరుకోవటానికి ఆటోరిక్షాలూ, కార్లు దొరుకుతాయి.

మిగతా వివరాలకు సంప్రదించండి :

రెసిడెంట్ సెక్రటరీ : శ్రీవిశ్వజననీ పరిషత్, జిల్లెళ్ళమూడి - 522 113.

గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

ఫోన్ : 08463-227324, 227492

E-mail: svjp.amma@gmail.com

Website: www.viswajanani.org



అంబా పంచదశీ

1. శ్రీమత్కళాం సుఖదసూక్తిసుధా కలాపాం
భానూపమ స్వతిలకాపహృతాఖిలాంధ్యాం
కారుణ్య పూర్ణనయనాం కవితాన్నపూర్ణాం
జిల్లెళ్ళమూడి జననీం శుభదాం భజే తాం

2. సౌమ్యాం స్వభక్త జనమానస కేళిహంసీం
శుభ్రాకృతిం సుకృతిసాధిత కీర్తిమూర్తిం
దీనావనాయ కలితాభయ దివ్యహస్తాం
జిల్లెళ్ళమూడి జననీం శుభదాం భజే తాం

3. యస్యాః పదం కులమతాది విభేదవాదాన్
త్యక్త్వా సదాన్నకలనై స్సకలం ప్రపాతి
దూరీకరోతి చ కలిం, కలిత ప్రభాభిః
జిల్లెళ్ళమూడి జననీం శుభదాం భజే తాం

4. యద్బోధనే పరమభూరిగభీర తత్త్వ
వారాశి రప్యమృతపూర్ణ సరోవరత్వం
సంప్రాప్య సన్నివహతే శ్రుతిపేయతాం చ
జిల్లెళ్ళమూడి జననీం శుభదాం భజే తాం

5. యద్రూపమేవ శ్రితచిత్తతమోఘ్నదీపం
యద్వీక్షణం హి కరుణారస లక్షణం చ
యద్భావనా సుజన సన్నుత పావనార్థా
జిల్లెళ్ళమూడి జననీం శుభదాం భజే తాం

6. స్తవ్యా సదా యదనసూయకతా నితాంతం
దివ్యా చ యత్సుమహితాహ్యుపదేశశైలీ
భవ్యా ప్రపన్న పరిపాలన ధీశ్చయస్యాః
జిల్లెళ్ళమూడి జననీం శుభదాం భజే తాం

7. నిత్యాన్నదాన కలనేన నిజాశ్రితానాం
సత్యోన్నతిం చ సకలా మకలంక శక్తిం
యా సాత్త్వికీం వితనుతే పరమాదరేణ
జిల్లెళ్ళమూడి జననీం శుభదాం భజే తాం

8. శక్తిత్రయం స్మరయతే హి యదీయమూర్తిః
భక్తిద్రుమం సుమయతే చ యదీక్షణార్చిః
ముక్తీందిరాం వితరతే నమతాంయదంఘ్రిః
జిల్లెళ్ళమూడి జననీం శుభదాం భజే తాం

9. మాన్యప్రభాం నిరుపమాన తపోగరిష్ఠాం
ధన్యాన్ జనాన్ కలయితుం చ కృతావతారాం
నిష్ఠాత్మికాం ధరణివత్ క్షమయా వరిష్ఠాం
జిల్లెళ్ళమూడి జననీం శుభదాం భజే తాం

10. నిర్వ్యాజ జాత కరుణా కిరణావలోకాం
శ్లోకస్తుతాం నిరతపాలితవందిలోకాం
దూరీకృతాశ్రిత భవాబ్ధిభవాతిశోకాం
జిల్లెళ్ళమూడి జననీం శుభదాం భజే తాం

11. యా వందిహీత్కమల మందిర మాన్యలక్ష్మీః
యా వత్సలత్వవహనే భువి దేవధేనుః
యా వాక్సుధా ప్రసరణే–పరశారదాంబా
జిల్లెళ్ళమూడి జననీం శుభదాం భజే తాం

12. యత్పుణ్యసీమ లసతే సురభారతీయ
విద్యార్చిషా విహితవైద్య సుసేవనైశ్చ
నిశ్శుల్కమేవ హి శ్రుతం క్రియతే చ యత్ర
జిల్లెళ్ళమూడి జననీం శుభదాం భజే తాం

13. యద్దివ్యధామ లసతే సుమనోమనోజ్ఞం
ధ్యానార్హమందిర మహేందిరయా సనందం
సిద్ధిప్రదాయక వినాయక మూర్తినా చ
జిల్లెళ్ళమూడి జననీం శుభదాం భజే తాం

14. యస్యాః సుధాంఘ్రియుగళీ కృత సాన్నిహిత్యాత్
సంభావ్యతే నవసుధా వసుధేతి భవ్యం
యద్వాసభూః జననుతా చ నిరంజనేతి
జిల్లెళ్ళమూడి జననీం శుభదాం భజే తాం

15. యస్యా స్సుమందిరవరే జపతాం వరాణాం
బ్రహ్మానుభూతి విభవో భవతీతి సత్యం
తేషాం తతో భవలతా పతితా భవంతి
జిల్లెళ్ళమూడి జననీం శుభదాం భజే తాం

ఫలశ్రుతి

జిల్లెళ్ళమూడి జననీ స్తుతిమాలినీం యః
మైత్రామశర్మకృత పంచదశీమిమాం వై
పారాయణం ప్రకురుతే వరభక్తియుక్తః
తన్మాతృవత్సలతయా లభతే శుభాని

–శతావధాని జి.ఎం. రామశర్మ

కృతజ్ఞతాభినందనలు

శ్రీ విశ్వజననీ పరిషత్, జిల్లెళ్లమూడి.

శ్రీ పోలిశెట్టి బాబూరావ్, ఎం.డి. క్రాంతి కన్‌స్ట్రక్షన్స్, హైదరాబాద్

శ్రీ శనగవరపు రవిశంకర్, నైరోబి, కెన్యా

శ్రీ ఎ.వి.ఆర్. సుబ్రహ్మణ్యం

శ్రీమతి భాగవతుల సుమన

శ్రీ భమిడిపాటి వెంకటరామశాస్త్రి

శ్రీ కారంచేటి లక్ష్మీనారాయణ


దశాబ్ది 'దర్శనమ్' సంచికల సమాహారమ్



Address: 29-105/4/1, New Vidya Nagar, Neredmet, Secunderabad - 56.
Ph: 040-27220401, 94410 15469, E-mail: editordarshanam@gmail.com

శ్రీ విశ్వజననీ పరిషత్

జిల్లెళ్లమూడి - 522 113, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్



విశ్వజనని అమ్మ సర్వత్రానురాగానికి దర్పణం పడుతూ శ్రీవిశ్వజననీ పరిషత్ బలహీనులైన, నిరాధారులైన పీడితులను ఆదుకుంటున్నది; బాధితుల యెడ కలిగే కరుణారసభరిత హృదయ స్పందనమే దైవత్వం అనే అమ్మ సందేశాన్ని అనేక సంస్థలద్వారా ఆచరణాత్మకం చేస్తున్నది.



















అమ్మను గురించి జిల్లెళ్లమూడి కేంద్రంగా నిర్వహింపబడుతున్న ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల వివరాలకోసం చదవండి.

1. 'విశ్వజనని' తెలుగు మాసపత్రిక (సంవత్సర చందా రూ. 100/-లు) జీవిత చందా రూ. 1000/-లు) చందాను శ్రీ విశ్వజననీ పరిషత్, జిల్లెళ్లమూడికి పంపగలరు.
2. **'MOTHER OF ALL'** - త్రైమాసిక పత్రిక (ఆంగ్లము, తెలుగు) సంవత్సరచందా: రూ. 160/- జీవిత సభ్యత్వం : రూ. 1600/- చందా పంపవలసిన చిరునామా : (**ఎం. ఉషారావు**, 201, సువర్ణ అపార్ట్‌మెంట్స్, 12-7-110, న్యూ మెట్టుగూడ, సికిందరాబాద్ - 17.
3. హైదరాబాద్‌లో సంప్రదించండి : **జిల్లెళ్ళమూడి అమ్మ సేవాసమితి**
   అధ్యక్షులు : శ్రీ వి.ఎస్.ఆర్. ప్రసాదరావు (92904 60859)
   కార్యదర్శి : శ్రీ కె. లక్ష్మీనారాయణ (93910 36047)

మరిన్ని వివరములకు సంప్రదించండి:

శ్రీ విశ్వజననీపరిషత్ జిల్లెళ్ళమూడి, ఫోన్: 08643-227324

సెల్‌ఫోన్ : 94903 07364

E-mail: svjp.amma@gmail.com

Website : www.viswajanani.org